కథ

వాణిశ్రీ




కుచేలరావు స్కూల్ మాస్టర్‌గా పనిచేసి రిటైరయ్యాడు. ఇన్నేళ్లూ అద్దె ఇళ్లల్లోనే కాలక్షేపం చేశాడు. ఇప్పుడిక సొంత ఇల్లు కట్టుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఎప్పుడో ఇరవై ఏళ్ల క్రితం స్థలం ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో కొని ఉంచాడు. ఇప్పుడు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో ఇల్లు కట్టుకుని ప్రశాంతంగా ఉండాలనుకున్నాడు. గ్రాట్యుటీ, కమ్యుటేషన్, జి.పి.ఎఫ్. వగైరా ఎంత వస్తుందో అంచనా వేస్తున్నాడు. ఆ డబ్బుతో ఇల్లు కట్టాలని డాక్యుమెంట్లు తీసుకుని ఆర్కిటెక్ట్‌ని కలిశాడు. ఇంటి ముందు పూల మొక్కలు, వెనుక దొడ్లో కూరగాయల మొక్కలు పెంచుకోవడానికి స్థలం వదిలి ప్లాన్ గియ్యమన్నాడు.

ఆర్కిటెక్ట్ ప్లాన్ గీసి ఇచ్చాడు.

ఒక రోజు కుచేలరావు భార్యతో కలసి తన ఇంటి స్థలం చూడడానికి వెళ్లాడు. దాదాపుగా అందరూ ఇళ్లు కట్టేసుకున్నారు. ఆ ప్రాంతం బాగా మారిపోయింది. మెయిన్‌రోడ్డుకి రెండు పక్కలా షాపింగ్ కాంప్లెక్స్‌లు వెలిశాయి. సినిమా హాళ్లు కిటకిటలాడుతున్నాయి.

కుచేలరావు ఇరవై ఏళ్ల క్రితం స్థలం కొన్నప్పుడు ఇళ్లు కట్టుకుని నివశించడానికి జనం భయపడేవాళ్లు. సిటీకి అంత దూరంలోనా? దొంగల భయం అనేవారు. కూరగాయలు, పాలు దొరకవు అన్నారు. సిటీ బస్సులు సరిగా ఉండవన్నారు. ఇప్పుడు చూస్తే అక్కడొక నగరమే వెలిసింది.

కుచేలరావు తన స్థలం మెయిన్‌రోడ్డు మీదే ఉన్నందుకు సంతోషించాడు. కానీ అతని స్థలంలో గ్రానైట్ రాళ్లు, ఇసుక తోలి ఉన్నాయి. అతను హతాసుడయ్యాడు ఇదేం అన్యాయం? తను కొనుక్కున్న స్థలంలో ఎవరో ఇల్లు కట్టడానికి చూడ్డం ఏమిటి? అని ఆక్రోశించాడు.

ఆ చుట్టుపక్కల వాళ్లని ఎంక్వయిరీ చేశాడు. తన స్థలంలో ఎవరు గ్రానైట్ రాళ్లు, ఇసుక వేయించారని? వాళ్లు తమకు తెలియదన్నారు. తెలిసినా చెప్పదల్చుకోలేదన్నట్లుంది వాళ్ల ప్రవర్తన.

“ఏయ్ పంతులూ! ఈ స్థలం నీదేనా?”

కుచేలరావు తనని ప్రశ్నించిన వ్యక్తిని చూశాడు. లావుగా ఎత్తుగా ఉన్నాడు. పొట్ట మూడడుగులు ముందుకు పొడుచుకుని వచ్చింది. గోల్డ్ కలర్ ఖాదీ బట్టలు వేసుకుని ఉన్నాడు. అన్ని వేళ్లకూ ఉంగరాలున్నాయి. ముంజేతికి కిలో బరువున్న బ్రాస్‌లెట్ ఉంది. మెడలో నులకతాళ్లలా బంగారు గొలుసులున్నాయి. అతని కళ్లు ఎర్రగా ఏదో జంతువుకళ్ల మాదిరి ఉన్నాయి. గడ్డం పెరిగి ఉంది. మీసాలు మెలేసి ఉన్నాయి.

“మాట్లాడవేం?” గద్దించి అడిగాడు అతను.

“నాదే” అన్నాడు కుచేలరావు బెదిరిపోతూ.

“అన్న పిలుస్తుండు రా” అన్నాడు.

“అన్న ఎవరు?”

“అన్న తెలీదా? ఈ ఏరియా కార్పొరేటర్” అన్నాడు.

పెద్దపులి వెంట నడిచిన ఆవులా వెళ్లాడు కుచేలరావు. అతను కారు డోరు తెరిచాడు. కుచేలరావు కారెక్కాడు. కారు బయల్దేరింది. కుచేలరావు గుండె పీచుపీచుమంటోంది. కార్పొరేటర్ తనని ఎందుకు రమ్మన్నాడు? తన స్థలంలో గ్రానైట్ రాళ్లు, ఇసుక తోలింది అతనేనా? కొంపదీసి తన స్థలం కబ్జా చేశాడా?

కారు ఆగింది. అతను డోరు తీశాడు. కుచేలరావు కారు దిగాడు. అది రెండంతస్తుల భవనం. రెండు కుక్కలు గొలుసులతో కట్టేసి ఉన్నాయి. భౌ.. భౌ.. అని అరుస్తున్నాయి.

కుచేలరావుని లోపలకు తీసుకెళ్లారు. సోఫాలో కూర్చోబెట్టారు. కూల్‌డ్రింక్ ఇచ్చారు. అరగంట తర్వాత అన్న వచ్చాడు. కుచేలరావు లేవబోతుంటే “ఫరవాలే కూచో పంతులూ” అన్నాడు.

“పంతులూ ఆ స్థలం నీదేనా?” అన్న కూర్చుంటూ ప్రశ్నించాడు.

‘ఔను సార్! నాదే. ఎప్పుడో ఇరవై ఏళ్ల క్రితం కొన్నాను. ఇప్పుడు రిటైరయ్యాను. ఇల్లు కట్టుకోవాలనుకుంటున్నాను” చెప్పాడు కుచేలరావు.

“ఇప్పుడిక ఇల్లేం కడతావు పంతులూ? సిమెంట్, స్టీలు ధరలు ఆకాశాన్నంటాయి. మేస్త్రీలతో, కూలీలతో నువ్వు పడలేవు. ఒక పనిచెయ్యి. ఆ స్థలం నాకిచ్చెయ్యి. నీకు రెడీమేడ్ ఇల్లు ఇప్పిస్తా! నీకు ఏ గొడవా ఉండదు. మున్సిపాల్టీ పర్మిషన్, నల్లా కనెక్షన్, డ్రైనేజీ లైనూ అన్నీ ఉన్నది తీసుకో” అన్నాడు అన్న.

కుచేలరావు గొంతు ఎండిపోయింది. అతని నోట మాటలు రావడం లేదు.

“అట్లాడ్దంటే నాకు అమ్మేయ్ నీ స్థలం”

కుచేలరావు గుడ్లు మిటకరించాడు.

“అప్పుడెంతకు కొన్నావు పంతులూ?”

“నలభై.. నలభై వేలు”

“అబ్బా! ఇప్పుడు నాలుగు లక్షలిస్తా పో” నవ్వుతూ అన్నాడు అన్న.

అక్కడ ఇప్పుడు గజం నలభై వేలకు అమ్ముతున్న విషయం కుచేలరావుకి తెలియదు. అన్నకు తెలుసు. మూడొందల గజాల స్థలం ఎంత విలువ చేస్తుందో లోలోపల అంచనా వేసుకుంటున్నాడు అన్న ఆనందపడుతూ.

* * *


కుచేలరావు సొంత ఇంటి కలకు బ్రేక్ పడడంతో దిగులు పడిపోయాడు. ఏం చేయాలో తోచడం లేదు. తనకు జరుగుతున్న అన్యాయం ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.

“ఏమండీ! ఎమ్మెల్యే కృష్ణుడు మీ క్లాస్‌మేట్ అన్నారుగా? ఆయనకు చెప్తే ఫలితం ఉంటుందేమో? కార్పొరేటర్ కంటే ఎమ్మెల్యే గొప్పవాడే కదా!” అన్నది కుచేలరావు భార్య.

“సరే! ఒక రాయి విసిరి చూద్దాం. కానీ ఎప్పుడో ముప్పై మూడేళ్ల క్రితం నా క్లాస్‌మేట్. మళ్లీ కలుసుకోలేదు. ఇప్పుడు సడన్‌గా వెళ్తే గుర్తుపడతాడంటావా?”

సందేహంగా అన్నాడు కుచేలరావు.

"ఎందుకు గుర్తుపట్టడూ? చిన్ననాటి స్నేహాల్ని ఎవరూ అంత తేలికగా మర్చిపోరు. జీవితాంతం గుర్తుంటాయని అంటారు. ఒక పని చేయండి. చిన్నతనంలో అతనికి ఏదైనా ఇష్టమైన పదార్థం ఉండి ఉంటుంది. అది తీసుకెళ్లండి. మీరు గుర్తొస్తారు. బాల్యస్మృతులు మదికి వచ్చి మిమ్మల్ని ఆదరిస్తాడు" అని సలహా ఇచ్చింది భార్య.



కథా నిలయం
శ్రీకాకుళం



"కృష్ణుడికి చుడువా అంటే ఇష్టం. ఎప్పుడూ టిఫిన్ బాక్స్‌లో అవే ఉండేవి" గుర్తుకు తెచ్చుకుంటూ అన్నాడు కుచేలరావు.

"చుడువా అంటే ఏమిటండీ?"

"ఓస్! ఆమాత్రం తెలీదా? చుడువా అంటే అటుకులు" అన్నాడు కుచేలరావు.

* * *

అప్పుడు అసెంబ్లీ జరుగుతోంది. ఎమ్మెల్యే కృష్ణుడి ఇల్లు ఎక్కడో కుచేలరావుకి తెలియదు. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆఫీసు ఉందనీ, అక్కడకు వెళ్లి కనుక్కుంటే ఇల్లు ఎక్కడుందో చెప్తారని ఒక మిత్రుడు కుచేలరావుకి సలహా ఇచ్చాడు.

కుచేలరావు చుడువా ప్యాకెట్ క్యారీ బ్యాగ్‌లో పెట్టుకుని ఎమ్మెల్యే క్వార్టర్స్‌కి బయల్దేరి వెళ్లాడు. అక్కడంతా సందడిగా ఉంది. పనుల మీద నియోజక వర్గాల నుండి వచ్చిన వారితో ఆ ప్రాంతం నిండిపోయింది.

ఎమ్మెల్యే కృష్ణుడి ఆఫీసు పై అంతస్తులో ఉందని సెక్యూరిటీ వాళ్లు చెప్తే వెళ్లాడు.

ఆఫీసు ముందున్న చెక్క బల్లల మీద, కుర్చీలలో కొందరు కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ముందు గదిలో కంప్యూటర్ ముందు పొదుగ్గా త్రిచూర్ణం బొట్టు పెట్టుకున్న యువకుడు కూర్చుని ఉన్నాడు.

కుచేలరావుని చూడగానే ముఖం చిట్లించి ఎవరు? ఎక్కడా చూసినట్లు లేదే? అనే భావం వచ్చేట్లు ఎగాదిగా చూశాడు. అతని పక్కనే కుర్చీలున్నాయి. అతను కూర్చోమని చెప్పలేదు. కూర్చోవచ్చో లేదో అతనికి తెలియలేదు. నిలబడే ఉన్నాడు. అతను ఎందుకొచ్చారని అడగలేదు. కంప్యూటర్ ఆపరేట్ చేస్తూ కూర్చున్నాడు.

"ఏమండీ! ఎమ్మెల్యేగారు ఎప్పుడొస్తారు?" అడిగాడు కుచేలరావు.

"ఏమోనండీ! అసెంబ్లీ జరుగుతోంది. లంచ్ అవర్లో బహుశా ఇంటికి వెళ్తారు. అటు నుంచి అసెంబ్లీకి వెళ్లినా వెళ్లొచ్చు. ఇటు ఆఫీసుకి వచ్చినా రావొచ్చు. ఏం చెప్పలేం" అన్నాడతను.

"ఎవరో పాపం పెద్ద మనిషి. ఏం పని మీద వచ్చాడో. ఫోన్ చేసి కనుక్కోని చెప్పవయ్యా పి.ఏ" ఖద్దరు బట్టలు వేసుకున్నాయన పి.ఏ.తో అన్నాడు.

కంప్యూటర్ ముందు కూర్చున్న అతను ఎమ్మెల్యేకి పి.ఏ. అని కుచేలరావుకి అర్థమైంది. అక్కడున్న వాళ్లు ఎమ్మెల్యేకి అనుచరులై ఉంటారనుకున్నాడు.

"అసెంబ్లీలో సెల్ ఆఫ్ చేస్తారు" అన్నాడు పి.ఏ.

"పోనీ లంచ్ అవర్లో చేసి చెప్పు"

పి.ఏ. తల ఊపాడు.

"ఏమండీ ఎమ్మెల్యేగారు మీకు తెలుసా?" అడిగాడు ఖద్దరు బట్టలు కట్టుకున్న వ్యక్తి.

"ఔనండీ! కృష్ణుడూ నేనూ టెన్త్ క్లాస్ వరకూ క్లాస్

మేట్స్‌మి" సిగ్గుపడుతూ చెప్పాడు కుచేలరావు.

"అలాగా! చెప్పరేం మరి? అరేయ్! ఈ సారు ఎమ్మెల్యేగారి క్లాస్‌మేటటరా! సారుకి కుర్చీ వేయండి" అని హడావుడి చేసి కుర్చీ తెప్పించి వేశాడు.

కుచేలరావు వరండాలో కుర్చీలో కూర్చున్నాడు. లంచ్ అవర్‌లో పి.ఏ ఫోన్లో మాట్లాడాడు.

"సార్! రెండు రత్వాత వస్తారు" అని డిక్లేర్ చేశాడు పి.ఏ.

"సార్! కేంటీన్‌లో భోజనం చేసి రండి. ఎమ్మెల్యే గారు రెండు తర్వాత వస్తారు" ఎవరో కుచేలరావుకి సలహా ఇచ్చారు.

కుచేలరావు భోజనం చేసి వచ్చి ఆఫీసు ముందు వరండాలో కూర్చున్నాడు.

రెండు దాటింది. మూడు కావొస్తోంది. ఎమ్మెల్యే కృష్ణుడు రాలేదు. ఆయన వస్తాడని నియోజకవర్గం నుంచి వచ్చిన వాళ్లు మీనమేషాలు లెక్కిస్తూ కూర్చున్నారు. నాలుగు గంటలకు పోర్టికో దగ్గర హడావుడి మొదలైంది. క్వాలీస్ వాహనంలో ముందు గన్‌మేన్లు ఆ తర్వాత ఎమ్మెల్యే కృష్ణుడు దిగాడు. అంతా నమస్కారాలు పెడుతుంటే ముక్కుబడిగా పలకరిస్తూ, పెదవుల మీద చిరునవ్వు అతికించుకుని హడావుడిగా మెట్లెక్కి ఆఫీసులోకి వెళ్లాడు.

కుచేలరావు కృష్ణుడిని చూశాడు. అప్పటి కృష్ణుడికి ఇప్పటి కృష్ణుడికి పోలికలే లేవు. మనిషి ఏనుగు గున్నలా ఉబ్బిపోయి ఉన్నాడు. అసలు తన క్లాస్‌మేట్ కృష్ణుడేనా? కాదా? తను పొరపాటున మరొక కృష్ణుడి దగ్గరికి వచ్చాడా? అనే అనుమానం కలుగుతోంది కుచేలరావుకి. తను కలవకుండా వచ్చిన దారిన పోతే బాగుండును అనుకుంటున్నాడు. ఎందుకంటే తీరా తను ఎదురుపడ్డాక నువ్వెవరో నాకు తెలీదు అంటే చిన్నబుచ్చుకోవాల్సి వస్తుంది అని ఆలోచించాడు.

"మీరిట్లా కూర్చుంటే అంతే. మీ పేరు స్లిప్ మీద రాసి పంపండి" గన్‌మేన్ అన్నాడు.

కుచేలరావు తన పేర్లు స్లిప్ మీద రాసి పంపాడు. కొంచెంసేపటి తర్వాత అతనికి రమ్మని పిలుపు వచ్చింది. బెరుకుగానే లోపలకు వెళ్లాడు. కృష్ణుడు అతన్ని ఎగాదిగా చూశాడు.

"నువ్వటోయ్ కుచేలరావ్? ఎన్నాళ్లకి కలిశావ్? నువ్వు ఏమీ మారలేదోయ్! బాగున్నావా? పిల్లలు ఎలా ఉన్నారు? జాబ్ చేస్తున్నావా? రిటైరయ్యావా?" అని కృష్ణుడు ప్రశ్నల వర్షం కురిపించాడు.

కుచేలరావు "హమ్మయ్య కృష్ణుడు గుర్తుపట్టాడు" అని ఊపిరి పీల్చుకున్నాడు. అన్నిటికీ సమాధానం చెప్పాడు కుచేలరావు.

కృష్ణుడు కాఫీ తెప్పించి మర్యాద చేశాడు.

"అ .. ఏమిటోయ్ సంగతి? ఏదైనా ప్రాబ్లమా?" అడిగాడు కృష్ణుడు.

కుచేలరావు తన స్థలంలో కార్పొరేటర్ గ్రానైట్ రాళ్లు, ఇసుక తోలడం, తనను ఆ స్థలం అమ్మమని బలవంతం పెట్టడం గురించి వివరంగా చెప్పాడు.

"ఎవడయ్యా ఆ కార్పొరేటరు? ఇదుగో శేఖర్ ఆ ఏరియా కార్పొరేటర్ ఎవరో కనుక్కో" అని పి.ఏ.కి చెప్పాడు కృష్ణుడు.

పి.ఏ. ఫోన్లో ఎవరితోనో మాట్లాడాడు.

"మనోహర రావట సార్!" చెప్పాడు పి.ఏ.

"శేఖర్ మనం ఒకసారి ఆ ఏరియాకెళ్లి మనోడి ప్లాట్ చూసిరావాలి. డిటైల్స్ తీసుకో" అని పి.ఏ.కి చెప్పాడు.

పి.ఏ. తల ఊపాడు.

"సార్! మీరిలా నా దగ్గర కూర్చోండి" అని కుచేలరావుని పిలిచాడు పి.ఏ.

కుచేలరావు పి.ఏ. పక్కన కూర్చుని ప్లాట్ గురించిన వివరాలు చెప్తుంటే అతను కంప్యూటర్లో ఫీడ్ చేసుకున్నాడు.


"ఏంటోయ్ కుచేలరావ్! ఏంటి ఆ క్యారీ బ్యాగ్‌లో. ఏదో తెచ్చినట్లున్నావే?" అడిగాడు కృష్ణుడు.

"అ.. ఏం లేదులే" అని సిగ్గుపడ్డాడు కుచేలరావు.

అందరి ముందూ తను తెచ్చిన అటుకులు ఇస్తే ఏం బాగుంటుంది? చాలామంది పుల్లారెడ్డి స్వీట్ పేకెట్లు తెచ్చి ఇస్తున్నారు. తను పొరపాటు చేశాడు. తను కూడా అలా

## మళ్లీ ఇన్నాళ్లకి...

ఒక వైపు టాలీవుడ్‌కి ఇలియానా గుడ్‌బై చెప్పేస్తోందనే వార్తలు జోరుగా వినిపిస్తూంటే మరో వైపు ఆమె నటించబోయే తెలుగు సినిమాల గురించిన సంగతులు కూడా బయటికొస్తున్నాయి. తాజాగా వినిపిస్తున్న విషయమేంటంటే- యువ హీరో విష్ణు కొత్త చిత్రంలో నాయిక ఇలియానా అట. వైవిఎస్ చౌదరి దర్శకత్వంలో రూపొందబోయే ఈ సినిమా పేరేంటో తెలుసా? 'సలీం- దుమ్ము లేపుతాడు'. ఈమధ్యనే స్లిమ్‌గా మారిన విష్ణు- స్లిమ్ సుందరి ఇలియానా కాంబినేషన్ అంటే ప్రేక్షకుల్లో క్రేజే మరి. చౌదరి 'దేవదాసు'తో పరిచయమైన ఇలియానా మళ్లీ ఇన్నాళ్లకి అతని డైరెక్షన్‌లో నటిస్తుందన్నమాట.



బ్రాండెడ్ స్వీట్లు తీసుకుని రావల్సింది అని విచారించాడు.

"ఫరవాలేదు ఇటివ్వు! అంతా మన వాళ్లే" అన్నాడు కృష్ణుడు.

కుచేలరావుకి చుదువా పేకెట్ ఇవ్వక తప్పలేదు. కృష్ణుడు స్వయంగా పేకెట్ విప్పి "భలే గుర్తుపెట్టుకున్నావోయ్. నేను అటుకులు బాగా ఇష్టపడే వాడిని. వెరీగుడ్" అని మెచ్చుకున్నాడు.

గుప్పెడు తీసుకుని నోట్లో వేసుకున్నాడు.

కుచేలరావుకి సంతోషం కలిగింది.

"సరేనోయ్ నాకు ఈవెనింగ్ సెషన్ ఉంది. అసెంబ్లీకి వెళ్లాలి. ఆ ప్లాట్ సంగతి ఏంటో నేను స్వయంగా వెళ్లి కనుక్కుంటాలే. నీకేం ఫరవాలేదు" అని భరోసా ఇచ్చాడు కృష్ణుడు.

కుచేలరావు తల ఊపాడు.

"శేఖర్! మా ఫ్రెండ్‌ని ఇంటికి పంపించే ఏర్పాటు చూడు. రఫీ ఉంటే ఇంటి దగ్గర డ్రాప్ చేసి రమ్మను" అన్నాడు కృష్ణుడు.

"ఫరవాలేదు కృష్ణా. నేను బస్సులో వెళ్తాలే. నాకు అలవాటే" అన్నాడు కుచేలరావు.

కృష్ణుడు హడావుడిగా బయల్దేరాడు.

* * *

కృష్ణుడు ఇచ్చిన హామీతో కుచేలరావుకి ధైర్యం వచ్చింది. తనకు గవర్నమెంట్ నుంచి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తం చేతికి అందేసరికి ఆర్నెల్లయినా పడుతుంది. అప్పుడుగానీ తను ఇంటి పని మొదలుపెట్టలేదు. ఈ లోపల మున్సిపల్ పర్మిషన్ వస్తే బాగుంటుందని, ప్లాన్ అప్రూవ్ చేయని మున్సిపాల్టీకి అప్లికేషన్ పెట్టుకున్నాడు. ముందుగా మున్సిపాల్టీ ఆఫీసులో ట్రేసర్ ప్లాన్ సరిగా ఉందా లేదా అని సరిచూసి అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్‌కి పంపిస్తాడు. ఆ తర్వాత ప్లానింగ్ ఆఫీసర్ సంతకం చేస్తే తను ఇల్లు కట్టుకోవచ్చు. దానికి ఆరు నెలలు సరిపోతుందిలే. ఈ లోపల ఆఫీసుకెళ్లి పదేపదే పర్మిషన్ కోసం అడుగుతుంటే లంచాలు అడుగుతారు అనుకున్నాడు కుచేలరావు. అందుకని మున్సిపాల్టీ ఆఫీసు వైపు కన్నెత్తి చూడలేదు.


కృష్ణుడు ఎటూ ప్లాట్‌కి వెళ్లి కార్పొరేటర్‌తో మాట్లాడి విషయం సెటిల్ చేస్తాడని ధీమాగా ఉన్నాడు కుచేలరావు.

ఒక రోజున కాలనీకి వెళ్లిన కుచేలరావు భార్య అక్కడ ఏదో పెళ్లికి అటెండై, తిరిగి వస్తూ తమ ప్లాట్ చూడడానికి వెళ్లింది.

అక్కడ ఒక బ్రహ్మాండమైన భవనం తయారవుతోంది. రాళ్లు మోసేవాళ్లు, కాంక్రీట్ కలిపేవాళ్లు, ఇంజనీర్ల మోతతో హడావుడిగా తిరిగే సూపర్‌వైజర్లతో అంతా గందరగోళంగా ఉంది.

కుచేలరావు భార్యకి ఏమీ అర్థం కావడం లేదు. అసలు అది తమ ప్లాటేనా? అని అనుమానం వచ్చింది. సందేహం లేదు అది తమ ప్లాటే. మరి ఈ బిల్డింగ్ ఎవరిది? ఎవరు కట్టిస్తున్నారు? తమకి ఇంకా రిటైర్మెంట్ బెనిఫిట్స్ రానే లేదు. రేపోమాపో వస్తాయని ఎదురుచూస్తున్నారు. అవి వస్తే గానీ ఇల్లు మొదలుపెట్టరు. మరి ఇదేమిటి?

కుచేలరావు భార్య లబోదిబోమంటూ మొగుడికి ఫోన్ చేసింది. పరిగెత్తుకొచ్చాడు కుచేలరావు. అతనికి కళ్లు తిరిగాయి.



వెంటనే ఎమ్మెల్యే కృష్ణుడికి ఫోన్ చేశాడు.

"కృష్ణా! నా ప్లాట్ గురించి నువ్వు పట్టించుకోలేదా? ఆ కార్పొరేటర్ నా ప్లాట్‌లో బిల్డింగ్ కట్టేస్తున్నాడు" మొత్తుకుంటూ చెప్పాడు కుచేలరావు.

"అక్కడ కార్పొరేటర్ బిల్డింగ్ కట్టడం లేదోయ్" అన్నాడు కృష్ణుడు నవ్వుతూ.

"మరి? ఇంకెవరు?" ఆందోళనతో అడిగాడు కుచేలరావు.

"మనమే"

"మనమే అంటే ఎవరు?"

## ఐటమ్ సాంగ్స్‌కి రెడీ

ఇటీవల కాలంలో 'బతుకమ్మ' సినిమాతో కొత్తగా పాపులారిటీని సంపాదించుకున్న సింధు తులానీ నటించిన 'హరే రామ్' కూడా ఆమెకి గుర్తింపుని తెచ్చిపెట్టింది. హీరోయిన్‌గా గ్యాప్‌లు అంతగా లేకుండా సినిమాల్లో నటిస్తూనే వున్న సింధు- ఐటమ్ సాంగ్స్ చేయడానికి రెడీయేనంటోంది. ఐటమ్ నంబర్ల వల్ల తక్కువ టైములో అటు డబ్బుకి డబ్బూ, పేరుకి పేరూ వస్తాయనేది సింధు ఆలోచన. అయితే ప్రముఖ హీరోల సినిమాల్లో మాత్రమే తను ఐటమ్ సాంగ్స్ చేస్తానంటోంది.

"ఏం లేదోయ్! మా చిన్నోడు అక్కడొక బట్టల షాపు షోరూమ్‌కి ప్లాట్ కావాలన్నాడు. ఎవరిదో ఎందుకు? మన ప్లాట్‌లో కట్టుకోమన్నాను. అదిప్పుడు మంచి సెంటర్ కదా! మనవాడు కోయంబత్తూరు కంపెనీ రెడీమేడ్స్‌కి ఏజెన్సీ తీసుకున్నాడంట. ఆ షోరూమ్ అన్నమాట. పది రోజుల్లో షోరూమ్ పూర్తి కావాలి. ముంబై నుంచీ ఐటమ్ గర్ల్ ఫర్జానా వచ్చి ప్రారంభోత్సవం చేస్తుంది" చెప్పుకుపోతున్నాడు కృష్ణుడు.

"అదేంటి? నేను ఇల్లు కట్టుకోవాలని..."

కుచేలరావు మాటలు పూర్తి కాకముందే కృష్ణుడు పకపకా నవ్వాడు.

"ఆ మెయిన్‌రోడ్డు మీద ఇల్లు కట్టుకుని ప్రశాంతంగా ఉండలేవోయ్. అదిప్పుడు కమర్షియల్ ఏరియాగా మారిపోయింది. నీకు ఇంటి స్థలం కావాలి అంతేగా! నేనిప్పిస్తాలే! నువ్వేం వర్రీ కాకు ఏం? ఉంటా!" అన్నాడు కృష్ణుడు.

కుచేలరావుకి చెవులు వినపడడం మానేశాయి. కళ్లు గూడా కనపడడం లేదు. ప్రపంచమంతా మసకమసకగా కనిపిస్తోంది. బుర్ర గిర్రున తిరిగి నేలమీద దబ్బున పడిపోయాడు.